క్లుప్తంగా

క్రికెట్ టోర్నీ ప్రారంభం



మ్యాచ్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

సోమందేపల్లి: సోమందేపల్లిలో మాజీ సర్పంచ్ రమాకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్‌పీఎల్ క్రికెట్ టోర్నీని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకులు బాబుల్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటమిని సమానంగా స్వీకరించాలని సూచించారు. అనంతరం జరిగిన పోటీల్లో తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నారెడ్డి టీం 10 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 60 పరుగులు చేసింది. గణేష్ ఎలెవెన్ జట్టు 8.4 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 61 పరుగులు చేసి గెలుపొందింది. సర్పంచ్‌లు అంజినాయక్, బాలాజీ, కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి, రైతు విభాగం పార్లమెంటు కార్యదర్శి జగదీష్, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు నాగభూషణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన అవసరం

హిందూపురం టౌన్: హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని చైతన్య రూరల్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ తిప్పేస్వామి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు గురువారం కొట్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. హెచ్ఎం శోభ పాల్గొన్నారు.

కుల గణన పక్కాగా చేపట్టండి



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి నరసింహమూర్తి

అమరాపురం: మండలంలోని అన్ని గ్రామాల్లో కుల గణన పక్కాగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి నరసింహమూర్తి అధికారులను ఆదేశించారు. మండలంలోని గ్రామ సచివాలయాల కార్యదర్శులు, సిబ్బందితో గురువారం ఆయన ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈనెల 27 నుంచి ప్రతి గ్రామంలోనూ ప్రతి ఇంటికీ వెళ్లి కులాల వారీగా జనాభా సంఖ్యను నమోదు చేయాలన్నారు. ఎంపీడీఓ మునిస్వామి, ఈఓఆర్డీ నాగమణి పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ



విజేతలతో ఉపాధ్యాయులు

పావగడ: విద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికి తీయడానికి స్థానిక శృంగేరి పాఠశాలలో గురువారం వివిధ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తాలూకా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. అన్ని విభాగాల్లో స్థానిక గురుకుల ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. బీఈఓ ఇంద్రాణమ్మ, గురుకుల పాఠశాల వ్యవస్థాపకుడు ఎస్‌సీ నాగభూషణం పాల్గొన్నారు.

దివ్యాంగుల విద్యాభివృద్ధికి కృషి



విద్యార్థినికి ట్యాబ్ అందజేస్తున్న ఎంఈఓ

అగళి: రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల విద్యాభివృద్ధికి కృషి చేస్తోందని ఎంఈఓ-2 చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందించిన రూ.38 వేల విలువైన ట్యాబ్‌ను గురువారం పీ బ్యాడిగెర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న దివ్యాంగురాలు విద్యార్థిని పల్లవికి అందజేశారు. హెచ్ఎం యోగేశ్వర రావు పాల్గొన్నారు.

పరిగి: కొడిగెనహళ్లి అంధుల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో 5వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా రూపొందించిన ట్యాబ్‌లను ఎంఈఓలు లక్ష్మీదేవి, శేషాచలం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ కరీమ్ పాల్గొన్నారు.

చిరుధాన్యాలు సాగు చేయండి

గుడిబండ: స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో గురువారం మండల సమాఖ్య సభ్యులు, యానిమేటర్లకు చిరుధాన్యాల సాగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిరుధాన్యాలతో కలిగే లాభాలను ఏపీ నాగరాజు వివరించారు. నీటి సౌకర్యం ఉన్న ప్రతి ఒక్కరూ కొంత భూమిలో చిరుధాన్యాలు సాగు చేయాలన్నారు. ఏపీఎం ముత్యాలప్ప పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

అగళి: మండలంలోని కెజీబీవీ పాఠశాల, రామాపురం, ఆర్‌జీ పల్లి, బొమ్మర్సనపల్లి పాఠశాలలను ఎంఈఓ భాస్కర్ గురువారం తనిఖీ చేశారు. ఏపి మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. మెనూ సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు.

జగనన్న పాలనలో ప్రతి ఇంటికీ మేలు

- హిందూపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టిఎన్.దీపిక





హిందూపురంలోని 3వ వార్డులో అభివృద్ధి చేసిన వివరాల బోర్డు ఆవిష్కరిస్తున్న టిఎన్.దీపిక, లేపాక్షి: మానేపల్లిలో బోర్డును ప్రదర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

హిందూపురం: మా పాలనలో మీ ఇంటికి ఒక్క మంచైనా జరిగిందని నమ్ముతుంటే మాకు ఓటు వేయండి అని దేశంలో ధైర్యంగా చెప్పగల ఒకే ఒక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని హిందూపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్.దీపిక అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా 3వ వార్డు నాయకుడు మహేష్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన కార్యక్రమానికి టీఎన్.దీపిక ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నాలున్నరేళ్ల కాలంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరించే బోర్డును ఆవిష్కరించి వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు కూడా ఇతర అభివృద్ధి చెందిన వర్గాలతో సమానంగా అభివృద్ధి చెందాలనేది సీఎం జగనన్న ఆలోచన అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం రెండు కళ్లుగా భావించి అన్ని వర్గాలకు సీఎం జగన్ మేలు చేస్తున్నారన్నారు. అందుకే రాష్ట్రానికి మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవశ్యకత ఉందన్నారు. నాలుగున్నర ఏళ్ల పాలనలో బడుగు బలహీన మైనార్టీ వర్గాల సంక్షేమానికి అధికశాతం ప్రాధాన్యత ఇచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. హిందూపురం మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, నాగేంద్రబాబు, ఆసీఫ్‌వుల్లా, షాజియా, మణి, సునిత, రోషన్‌అలీ, మల్లికార్జున, నాయకులు మహేష్, నాగరాజు, వైఎస్సార్‌సీపీ పట్టణ ఏ, బి బ్లాక్ కన్వీనర్లు సాదిక్, నరేష్, కార్పొరేషన్ సభ్యులు లక్ష్మినారాయణ, వార్డు ఇన్‌చార్జిలు కవిత, మల్లికాబాను, చాందు, ఫరూక్, జేసీఎస్ కన్వీనర్లు శివశంకర్‌రెడ్డి, నౌషాద్, నాయకులు ఆర్‌కె ఖలీల్, బాలాజీ, దాదు, బాబు, సుభాష్‌గాంధీ, రియాజ్, భారతి, కవితారెడ్డి, ముత్తవల్లి రహంతుల్లా, బాషా, నయాజ్ పాల్గొన్నారు.

గుడిబండ: జంబులబండలో సర్పంచ్ నరసమ్మ అధ్యక్షతన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. పార్టీ కన్వీనర్ డీఎల్ యంజారేగౌడ్ మాట్లాడుతూ సీఎం జగనన్నను మరోమారు ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు. ఎంపీపీ రాధమ్మ, జెడ్పీటీసీ భూతరాజ్, సింగిల్‌విండో అధ్యక్షుడు చంద్ర పాల్గొన్నారు.

హిందూపురం: చలివెందుల పంచాయతీలో సర్పంచ్ ఉపేంద్రరెడ్డి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరించే బోర్డును ప్రదర్శించారు. మండల కన్వీనర్ రాము వైఎస్సార్‌సీపీ పతాకాన్ని ఎగురవేశారు. వైస్ ఎంపీపీ రఘునాథరెడ్డి, జెసీఎస్ కన్వీనర్ గిరి, సచివాలయ కన్వీనర్లు నరేష్‌గౌడ్, అమరనాథ్, బాబుల్లి తదితరులు పాల్గొన్నారు.

రొళ్ల: రంగనపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. సర్పంచ్ అనిత, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్రలు సంక్షేమ పథకాలను తెలియజేసే బుక్‌లెట్లను అందజేశారు. వైస్ సర్పంచ్ రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిలమత్తూరు: దేమకేతేపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ తిరుమలేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరించారు. జేసీఎస్ కన్వీనర్ శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మడకశిర: సీఎం వైఎస్ జగన్‌తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప అన్నారు. పట్టణంలోని కోట వీధి వార్డు సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా వైఎస్సార్ సర్కిల్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. సచివాలయం ఎదుట సంక్షేమ పథకాల బోర్డును వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రదర్శించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ మళ్లీ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని తెలిపారు. జేసీఎస్ కన్వీనర్ విక్రమ్, కౌన్సిలర్లు రమేష్, శ్రీనివాసులు, ఫకృద్దీన్, సోషల్ మీడియా కన్వీనర్లు జయరాజు, నగేష్,సచివాలయ కన్వీనర్లు గోపి, అంజలి, శ్రీనివాసులు, స్థానిక నాయకులు ఈశ్వర్,మారుతి పాల్గొన్నారు.



మడకశిరలో పార్టీ జెండా ఆవిష్కరణ

అగళి: సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని మండల కన్వీనర్ శ్రీనివాస్, ఎంపీపీ రేణుక, జేసీఎస్ కన్వీనర్ మహేంద్రప్ప పేర్కొన్నారు. గురువారం ఇరిగేపల్లి గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.

లేపాక్షి: మానేపల్లి గ్రామంలో సర్పంచ్ నిర్మల ఆధ్వర్యంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం నవరత్నాల పథకాల ద్వారా ఎంతమందికి లబ్ధి జరిగిందనే వివరాలు వెల్లడించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, స్థానిక నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, శంకరప్ప, నాగరాజు పాల్గొన్నారు.

అమరాపురం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోమారు జగనన్నను సీఎం చేయాలని ఆ పార్టీ మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ పేర్కొన్నారు. హలుకూరు గ్రామ సచివాలయం-1 పరిధిలో గురువారం ఏర్పాటు చేసిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎంపీపీ ఈరన్న, సర్పంచ్ హనుమక్కతో కలిసి వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. సంక్షేమ పథకాల లబ్ధి బోర్డును జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, జేసీఎస్ మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నాలుగున్నర సంవత్సరాల్లో వందశాతం సీఎం జగనన్న అమలు చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోమారు జగనన్నను సీఎంను చేయాలన్నారు. ఎంపీటీసీ పుష్ప పాల్గొన్నారు.



చలివెందులలో సంక్షేమ పథకాల బోర్డు ప్రదర్శన

పెనుకొండ రూరల్: వెంకటరెడ్డిపల్లి గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వం చేపట్టిన, అమలు చేసిన సంస్కరణలు, పథకాలను నేతలు వివరించారు. వెంకటేశ్, సునీల్, నరసింహులు, కొండలరాయుడు, రాము, గంగాధర్ నాయక్ పాల్గొన్నారు.

రూ.11.69 కోట్లతో లబ్ధి

మడకశిర రూరల్: సీఎం వైఎస్ జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా సీ కొడిగేపల్లి గ్రామానికి నాలుగున్నరేళ్లలో రూ.11,69,89,22 కోట్ల మేర లబ్ధి జరిగిందని వైస్ ఎంపీపీ మూర్తి, తాలుకా బూత్ మేనేజర్ సత్యనారాయణరెడ్డి తెలిపారు. గ్రామంలో గురువారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో వారు పాల్గొని సంక్షేమ పథకాలతో జరిగిన లబ్ధిపై వివరాలు నమోదు చేసిన బోర్డును ప్రారంభించారు. అనంతరం నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీటీసీ శారదమ్మ, మండల ఎస్సీ సెల్ నాయకులు జమ్మానిపల్లి మూర్తి, మండల బూత్ మేనేజర్ మంజునాథ్, రాజు, భరత్‌కుమార్ పాల్గొన్నారు.



గుడిబండ: జంబులబండలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం



రొళ్ల: రంగనపల్లిలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పెనుకొండ రూరల్: వెంకటరెడ్డిపల్లిలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం



మడకశిర రూరల్: సీ కొడిగేపల్లిలో సంక్షేమ పథకాల లబ్ధి బోర్డును ప్రదర్శించిన దృశ్యం

సరైన సస్య రక్షణతో ఉత్తమ దిగుబడులు

చిలమత్తూరు: పంటల సాగులో సరైన సస్యరక్షణ చర్యలు చేపడితే ఉత్తమ దిగుబడులు సాధించవచ్చని ఏరువాక కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త రామసుబ్బయ్య అన్నారు. మండలంలోని మొరసలపల్లి, దోరణాలపల్లి గ్రామాల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గురువారం ఏరువాక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన పాల్గొని కంది, వేరుశనగ పంటలను పరిశీలించారు. కందికి శనగపచ్చ పురుగు, మరకమచ్చ పురుగు ఆశించిందని, దీనిని నివారించేందుకు క్వినాల్ఫాస్ 2.5 ఎంఎల్ మందును లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. పురుగు ఉధృతంగా ఉంటే కోరోజన్ 60 ఎంఎల్‌ను లీటర్ నీటిలో వేసి పిచికారీ చేయాలన్నారు. మారుక మచ్చ పురుగు నివారణకు క్లోరోఫైరిపాస్ 2.5 ఎంఎల్ మందును లీటర్ నీటిలో, లేదా స్పైనోశాడ్ 0.3 ఎంఎల్ మందును, లేదా ఇండరాక్షన్ 1 ఎంఎల్ మందును లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ఏఓ వంశీకృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త రామసుబ్బయ్య

వాసవి కల్యాణ మంటపానికి భూమిపూజ

అమరాపురం: మండల కేంద్రమైన అమరాపురంలోని బసవన్న ఆలయం పక్కన రెండెకరాల విస్తీర్ణంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కల్యాణ మంటపం నిర్మాణానికి గురువారం భూమి పూజ నిర్వహించారు. మైసూరు నుంచి వచ్చిన చిన్మయానంద స్వామీజీ కన్యాకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు అశ్వర్థనారాయణ స్వామి, చిన్మయానంద స్వామి వాస్తు హోమాలు, కళశ పూజ, నవగ్రహ తదితర పూజలు నిర్వహించారు. సర్పంచ్ వాగేష్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. స్వామీజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.



భూమిపూజ చేస్తున్న సర్పంచ్ వాగేష్

మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే



పైప్‌లైన్ పనులు జరుగుతున్న దృశ్యం

మడకశిర: ఎమ్మెల్యే తిప్పేస్వామి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. పట్టణంలోని 12వ వార్డు(తేరువీధి)లో నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానికులు డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకి విన్నవించుకున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ వేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈమేరకు గురువారం పనులు ప్రారంభం అయ్యాయి. ఎమ్మెల్యే తిప్పేస్వామికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ వైఎస్సార్ సీపీ నాయకుడు జయరాజ్, కౌన్సిలర్లు శ్రీనివాసులు, కోఆప్షన్ సభ్యుడు ఫకృద్దీన్, సచివాలయ కన్వీనర్లు గోపి, అంజలి, స్థానిక నాయకులు నగేష్,తిమ్మరాజు, సనావుల్లా, శేఖర్, చందన్, మహమ్మద్, సాదిక్, మౌలా తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం తనిఖీ



రికార్డులు తనిఖీ చేస్తున్న జిల్లా కార్యదర్శి రమ

చిలమత్తూరు: మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయాన్ని ఆ శాఖ జిల్లా కార్యదర్శి రమ గురువారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. గ్రంథాలయ సభ్యత్వ నమోదును పెంచాలని గ్రంథాలయాధికారి మల్లికార్జునకు సూచించారు. లైబ్రరీ సెస్ బకాయిలను వసూలు చేయాలని ఆదేశించారు.

సమస్యలపై వినతిపత్రం

మడకశిర: ఆర్టీసీ డిపోలోని సమస్యలను పరిష్కరించడానికి చొరవ తీసుకోవాలని ఈయూ నాయకులు కోరారు. ఈమేరకు గురువారం డీఎం రామసుబ్బయ్యను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. 55 సంవత్సరాలు దాటిన డ్రైవర్లను స్కూల్ బస్సులకు పంపాలని, శ్రీశైలం సర్వీసుకు చార్ట్ వేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. డిపో అధ్యక్షుడు రఫిక్,కార్యదర్శి రంగనాథ్, ట్రెజరర్లు శివకుమార్, ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

ఘనంగా సత్యసాయి జయంతి



పెనుకొండలో సత్యసాయి, షిర్డీసాయి చిత్రపటాల ఊరేగింపు



సత్యసాయి చిత్రపటం వద్ద పూజలు చేస్తున్న దృశ్యం

చిలమత్తూరు: సత్యసాయిబాబా జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద సత్యసాయి చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్యసాయి సేవా ట్రస్ట్ సభ్యులు, వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ మద్దిపి లక్ష్మినారాయణ, వాల్మీకి సోము, సత్యసాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు..

గోరంట్ల: సత్యసాయి జయంతిని పురస్కరించుకుని బూదిలి గ్రామానికి చెందిన సత్యసాయి భక్తులు మీనాక్షమ్మ, వేణుగోపాలాచారి దంపతులు గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పెనుకొండ రూరల్: భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతిని పురస్కరించుకుని పట్టణంలో సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో సత్యసాయి, షిర్డీసాయి చిత్రపటాలకు పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవం నిర్వహించారు. సత్యసాయి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆదిశేషా రెడ్డి ఆధ్వర్యంలో సత్యసాయి జయంతిని ఆచరించి కేక్ కట్ చేశారు.

పావగడ: పుట్టపర్తి సాయిబాబా జయంతిని పురస్కరించుకుని స్థానిక హెల్ప్ సొసైటీ అధ్యక్షుడు మానం శశి కిరణ్ గురువారం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

నిర్ణయించుకున్న లక్ష్యం వైపు నడవాలి

- గుంటూరు డిప్యూటీ కలెక్టర్ స్వాతి

హిందూపురం టౌన్: జీవితంలో లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ వైపుగా అడుగులు వేయాలని విద్యార్థినులకు గుంటూరు డిప్యూటీ కలెక్టర్ స్వాతి సూచించారు. తాను విద్యను అభ్యసించిన స్థానిక ఎస్ఎస్‌పీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం సన్మానం అందుకొని మాట్లాడారు. ఇష్టంతో కష్టపడి చదవాలని అన్నారు. అందివచ్చిన అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. పిన్సిపాల్ ప్రగతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి డిప్యూటీ కలెక్టర్ స్థాయికి ఎదిగిన స్వాతిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం ఘనంగా సత్కరించారు.

పరిగి: గొరవనహళ్లికి చెందిన స్వాతి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికై తొలిసారిగా మండలానికి వచ్చిన సందర్భంగా స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఆమె కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకున్నారని కొనియాడారు. తహసీల్దార్ సౌజన్యలక్ష్మి, డిప్యూటీ తహసీల్దారు లక్ష్మీనరసింహ, ఆర్ఐలు మురళీధర్, సిద్దేశ్వర్, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



డిప్యూటీ కలెక్టర్ స్వాతిని సత్కరిస్తున్న దృశ్యం

వీర వనిత ఓబవ్వను ఆదర్శంగా తీసుకోవాలి



ర్యాలీ నిర్వహిస్తున్న మాలలు

మడకశిర: వీర వనిత ఓబవ్వను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అమలాపురం మాజీ ఎంపీ హర్షకుమార్ కోరారు. పట్టణంలోని షిరిడీసాయిబాబా ఆలయ ఆవరణంలో గురువారం నియోజకవర్గ స్థాయి మాలల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈసందర్భంగా వీర వనిత ఓబవ్వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆమె చిత్ర పటాన్ని వెండి రథంలో ఉంచి ఊరేగించారు. మాజీ ఎంపీ హర్షకుమార్ మాట్లాడుతూ ఓబవ్వ జయంతి వేడుకలను ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని కోరారు. దళితులకు వైఎస్సార్ అండగా నిలిచి న్యాయం చేశారన్నారు. మాలలు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం చేయాలని కోరారు. బసవలింగమూర్తి స్వామి, జ్ఞానప్రకాశ్‌స్వామి, నెహ్రూటలేకర్, ఓబులేశు, పాండురంగమూర్తి, డాక్టర్ దినకర్, బసవలింగప్ప, రుద్రముని, నిరంజన్‌మూర్తి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం



డ్రైనేజ్ నిర్మాణ పనులు చేపట్టిన దృశ్యం

మడకశిరరూరల్: ఆర్.అనంతపురం గ్రామంలో రూ.5 లక్షలతో డ్రైనేజ్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్లు సర్పంచ్ అంజినమ్మ గురువారం తెలిపారు. డ్రైనేజ్, సీసీ రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు ఎమ్మెల్యే తిప్పేస్వామికి విజ్ఞప్తి చేయగా రూ.20 లక్షలు మంజూరు చేయించారన్నారు. రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు చేయనున్నట్లు తెలిపారు.

మోస్తరు వర్షం

మడకశిరరూరల్: మండలంలో గురువారం సాయంత్రం ఆకాశం మేఘావృతమై మోస్తరు వర్షం కురిసింది. ఈ వర్షం రబీలో పంటలను సాగు చేయడానికి ఉపయోగపడిందని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

వాల్మీకి మహర్షి జయంతి



జ్యోతులు మోస్తున్న మహిళలు

లేపాక్షి: ఓబుళాపురం గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతిని వాల్మీకి సముదాయ ప్రజలు గురువారం ఘనంగా నిర్వహించారు. మహిళలు జ్యోతులతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి విశేషంగా పూజలు నిర్వహించారు. సర్పంచ్ నాగేంద్రబాబు, రాష్ట్ర సేవాదళ్ నాయకుడు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నేడు 'వై ఏపీ నీడ్స్ జగన్'

గుడిబండ: చిగతుర్పిలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ డీఎల్ యంజారేగౌడ్, జేసీఎస్ కన్వీనర్ శివ కుమార్, ఎంపీపీ రాధమ్మ తెలిపారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి హాజరవుతారన్నారు.

రొళ్ల: గుడ్డగుర్కిలో శుక్రవారం ఉదయం 11 గంటలకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్ర, ఎంపీటీసీ లింగరాజు, సర్పంచ్ హరిక్రిష్ణ తెలిపారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి పాల్గొంటారన్నారు.

పరిగి: బీచిగానిపల్లిలో శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి తెలిపారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం



అన్నదానం చేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్: పట్టణంలోని కల్లూరు సుబ్బారావు పార్కు వద్ద ఉన్న అయ్యప్పస్వామి ఆలయంలో గురుస్వామి బాలాజీ ఆధ్వర్యంలో గురువారం అయ్యప్ప మాలధారులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

పెనుకొండ రూరల్: పట్టణంలోని ఊరివాకిలి అంజనేయ స్వామి ఆలయ సమీపంలో లాయర్ సుదర్శన రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారులకు అన్నదానం చేశారు.

పౌష్టికాహారం అందిస్తా

లేపాక్షి: లేపాక్షి పీహెచ్‌సీకి గ్రామాల నుంచి ప్రతి గురువారం వైద్య పరీక్షలు చేయించుకోడానికి వచ్చే గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తానని చోళసముద్రం గ్రామానికి చెందిన సమాజసేవకుడు కరణం రమానందన్ పేర్కొన్నారు. పీహెచ్‌సీలో శుద్ధజల ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. సర్పంచ్ ఆదినారాయణ పాల్గొన్నారు.

ఆటోలు ఢీ..ఇద్దరికి గాయాలు

పరిగి: హొన్నంపల్లి వద్ద గురువారం రెండు ఆటోలు ఢీకొన్నాయి. పరిగి వైపు నుంచి మడకశిర వైపు వెళ్తున్న ఓ ఆటోను ఎదురుగా వచ్చిన మరో ఆటో ఢీకొంది. ఆటోల్లో ప్రయాణిస్తున్నవారికి గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు.

విద్యార్థినికి గాయాలు

పావగడ: స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని రాజేశ్వరి గురువారం రోడ్డు ప్రమాదంలో గాయపడింది. కళాశాల ముగించుకుని వస్తుండగా కారు డిక్కీ తగిలి గాయాలు కావడంతో తుమకూరు ఆస్పత్రికి తరలించారు.